నేడు వివేకానంద, కుమ్రంభీం విగ్రహాల ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ఏరియాలో స్వామి వివేకానందా, కుమ్రంభీం విగ్రహాలను శనివారం ఆవిష్కరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ తెలిపారు. వార్డు కౌన్సిలర్లు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పంచాయతీ డీఈని అడ్డుకున్న గ్రామస్తులు

నెల్లికుదురు, జనవరి 3: మండలంలోని మేచరాజుపల్లిలో రోడ్డు నిర్మించాలని పలుమార్లు చెప్పినప్పటికీ నిర్లక్ష్యం వహించడంపై పంచాయతీరాజ్ డీఈ రాజశేఖర్‌ను గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వచ్చారు. అక్కడే ఉన్న పంచాయతీరాజ్ డీఈని గ్రామస్తులు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని పలుమార్లు చెప్పినా పట్టించుకోకపోవడంపై కారును అడ్డుకున్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని బాలసదన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శీతకాలం నేపథ్యంలో అన్ని వసతి గృహాల్లోని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం, పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. జిల్లా అధికారులు సురేష్, నరసింహాస్వామి, మరియన్న, రాజేందర్ పాల్గొన్నారు.

రాజమౌళికి సెక్షన్ ఇంజినీర్ అవార్డు

మహబూబాబాద్ రూరల్, జనవరి 3: సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రాజమౌళి జనరల్ మేనేజర్ అవార్డు అందుకున్నారు. వరదల సమయంలో మానుకోట సెక్షన్ పరిధిలోని తాళ్లపూసపల్లి, ఇంటికన్ని సమీపంలో అత్యుత్తమ సేవలు అందించారు. అకాల వర్షంతో సుమారుగా 20చోట్ల రైల్వేట్రాక్ కింద కంకర కొట్టుకునిపోగా పెట్రోల్ మన్, బ్రిడ్జ్ వాచ్‌మన్‌ను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరకుండా చూశారు. దీంతో శుక్రవారం సికింద్రాబాద్‌లో దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

PUBLIC NOTICE

It is to Informed to the general public that, Srl Kommineni Srinivas, S/o Ramulu, R/o Vanthadapala (V) Narsimhulapet (M) Mahabubabad Dist. has approached my client's company 1.e. Shriram Finance Ltd., Mahabubabad Br. to advance the loan and submitted the documents pertaining to the below mentioned schedule property. In the chain of acquisition of his Title over the below mentioned property, the original link document vide Registered Sale Deed No. 6888/2012 and 6890/2012 were misplaced. In this regard any objections or other claims may Inform with documents, within 4 days from this day. Otherwise it will be treated as there are no other claims and the bank will accept the Equitable Mortgage and there after no claims will be valid

SCHEDULE ;House Plot No. 62 admeasuring 150 Sq. Yds. out of Sy.No. 308/B1 and 308/B2 situated at Fatheepuram (V), Thorrur (M), Mahabubabad Dist. within the following boundaries

East: 20 Ft. wide Proposed Road, West: Plot No. 41, North: Plot No. 61,South: Plot No. 63,

B. Anand Kumar, Advocate
MAHABUBABAD. Cell: 94402 41819.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.

NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మహబూబాబాద్ రూరల్ : మాట్లాడుతున్న కిషన్‌నాయక్

నర్సింహులపేట: తహసీల్దార్ నాగరాజు నివాళులు

ఇనుగుర్తి: నివాళులర్పిస్తున్న నాయకులు

తొర్రూరు: చెర్లపాలెంలో టీచర్లకు సత్కారం

సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా వ్యాప్తంగా పలువురి నివాళులు
- పాఠశాలల్లో జయంతి కార్యక్రమాలు
- మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నమస్తే నెట్‌వర్క్, జనవరి 3 : సావిత్రీబాయి పూలే జయంతి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పలు పాఠశాలల్లో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. మహబూబాబాద్ పట్టణం బాలుర ఉన్నత పాఠశాలలో డీఈఓ రవీందర్‌రెడ్డి మహిళాఉపాధ్యాయును శాలువాతో ఘనంగా సత్కరించారు. సావిత్రీబాయి సేవలను కొనియాడారు. మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హెచ్ఎం పొడుగు నర్సయ్య, కేవీపీఎస్ నాయకులు రామ్మూర్తి, మనోహర్, సుగుణ, వీరస్వామి, జయ, శారద, అనిత పాల్గొన్నారు. ఇతర పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సంకా బద్రీనారాయణ, వెంకటేశ్వర్లు, చాగంటి ప్రభాకర్, వెంకన్న పాల్గొన్నారు.

డోర్నకల్ ఎంపీపీఎస్ ఆవరణలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శాలువలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సేవలు అందించిన సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కామ సంజీవ డారు. సావిత్రిబాయి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని చెప్పారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బయ్యారం: పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రీయా మండల అధ్యక్షుడు ప్రభుదాసు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అంగోత్ రమేశ్, శ్రీధర్, డీఎస్ వినోద్‌కుమార్, వెంపటి సీతారాములు, బద్రీనాథ్, జీటీ రమేశ్, కమల పాల్గొన్నారు. గంగారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, మండలంలోని పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఆర్ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాంచందర్, సుధాకర్, రేగ రమేశ్, పాపారావు పాల్గొన్నారు. నర్సింహులపేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాధవి, కేవీపీఎస్ జిల్లా నాయకుడు యాకుబ్ పాఠశాలల్లో హెచ్ఎంలు సాయిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయబ్ తహసీల్దార్ సంజీవ, ఎంపీవో యాకయ్య, సత్తిరెడ్డి ఉన్నారు.

సీరోలు మండలం తాళ్లసంకీసలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎల్‌పీవో కనకదుర్గ మాట్లాడారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, ప్రతాపని బిక్షమయ్య పాల్గొన్నారు. నర్సింహులపేట మండలంలోని పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఎంఈవో రామ్మోహన్‌రావు సన్మానించారు. దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల, దంతాలపల్లి, పెద్దముప్పారం పాఠశాలల్లో, మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేసముద్రం మండలం కల్వల ప్రభుత్వ పాఠశాల, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కల్వల హైస్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో క్రాంతికుమార్, మార్కెట్ కార్యదర్శి అమర లింగేశ్వరరావు, డీటీ ఎర్రయ్య ఉన్నారు. బయ్యారం మండల కేంద్రంలో జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అంగోత్ శ్రీకాంత్‌నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గంగుల సత్యనారాయణ, జర్పుల శ్రీను, యాకయ్య, వీరబాబు, దేవోజీ, శోభన్ పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కత్తి రమేశ్, వినయ్, సురేశ్, ఉదయ్ ఘనంగా నివాళి అర్పించారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఆ సంఘం కోశాధికారి గోపందాస్ కృష్ణ, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, గుజ్జునూరి బాబురావు పాల్గొన్నారు. మరిపెడ మండలం సీతారాంపురం పాఠశాలలో టీచర్లు సువర్ణ, ఇందిరా, అనురాధ, మంజు భార్గవి, రాధిక, ఉమారాణి, ప్రభావతి, శ్రీదేవి, స్వప్న, వెన్నెల భద్రమ్మ, వీరారం పాఠశాలలో లక్ష్మీ, నిర్మల, జానకిని శాలువాలతో సత్కరించారు. చిన్నగూడూరు మండలంలోని పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయులు లలిత, నాగార్జున్ పాల్గొన్నారు. తొర్రూరు, పెద్దవంగర ఎంఈవో లు ఎం.బుచ్చయ్య, బి.శ్రీనివాస్, ఉపాధ్యాయ నాయకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్‌లో సావిత్రీబాయి చిత్రపటానికి హెచ్ఎం విష్ణువర్ధన్‌రావు పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఉపాధ్యాయులు నెల్లుట్లభాస్కర్, సుమన్, సుధాకర్, రాజ్‌కుమార్, పాషామియా, నర్సయ్య, సాంబయ్య, రాంబాబు, జుమ్మేలాల్, సూరయ్య, శ్రీలత, మదన్మోహన్, మాధవి పాల్గొన్నారు.

తొర్రూరు: వడ్డెకొత్తపల్లి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు

కురవి: తాళ్లసంకీస గ్రామంలో..

మరిపెడ: మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నర్సింహులపేట: ఉపాధ్యాయురాలికి సన్మానం

టీచర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

నెల్లికుదురు: విద్యార్థినులు, మహిళలు సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. మండలంలోని మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సావిత్రీబాయి జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉపాధ్యాయినులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. హెచ్ఎం మంగతాయి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లా

డోర్నకల్: మహిళా టీచర్లను సన్మానిస్తున్న పీఆర్టీయూ సభ్యులు

దంతాలపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో నివాళులు

కేసముద్రం : టీచర్లను సన్మానిస్తున్న మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి

మహిళల అభున్నతికి కృషి మహనీయురాలు

సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమంలో కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలిగా మహిళలకు విద్య నేర్పించారని తెలిపారు. బాలికల పాఠశాలలను స్థాపించి విద్య నేర్పించారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు రవీందర్‌రెడ్డి, నరసింహాస్వామి, సుబ్బారావు, పురుషోత్తం, మరియన్న పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

మహబూబాబాద్ రూరల్/ నెల్లికుదురు /ఇనుగుర్తి, జనవరి 3 : సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని 13వ వార్డులో సీసీ రోడ్లు, నెల్లికుదురు మండలం కాస్యతండా, బంజర, రావిరాల, నెల్లికుదురు. బ్రాహ్మణకొత్తపల్లి, బడితండా, సొల్లతండా, సెద్దతండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, పోతురాజు, నాయిని సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మా రెడ్డి, గుగులోత్ బాలాజీ నాయక్, గొల్లపల్లి ప్రభాకర్, మాజీ ఎంపీపీ జెల్ల వెంకటేశ్ పాల్గొన్నారు. కాగా, మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కాళోజీ వాకర్స్ ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఇనుగుర్తి మండలంలోని లక్ష్మీపురంలో రూ.2లక్షల స్పెషల్ నిధులతో ఏర్పాటు చేసిన బోర్ మోటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఆస్తి పన్ను వంద శాతం వసూలే లక్ష్యం

తొర్రూరు, జనవరి 3: ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ పీ శాంతికుమార్ అన్నారు. శుక్రవారం తొర్రూరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బకాయిల వసూళ్లు ముమ్మరం చేసినట్లు తెలిపారు. 2024-25లో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్‌మెంట్ టాక్స్‌దారులకు నోటీసులు ఇచ్చి రెండు మూడు రోజులుగా చెబుతున్నా చెల్లించని సముదాయాలను సీజ్ చేయనున్నట్లు చెప్పారు. బకాయిదారులకు రెడ్ నోటీస్ ఇచ్చినప్పటికీ చెల్లించని ఇళ్లను జప్తు చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని వ్యాపారస్తులకు నోటీసులు ఇస్తామని చెపారు. మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, ఆర్ఐ రాజయ్య, హెల్త్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యుల ధర్నా

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : జిల్లాలోని మరిపెడ మండలం తానంచర్లకు చెందిన బానోత్ సుమన్ కొడకండ్లలో మూడు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతిచెందగా, బంధువులు మహబూబాబాద్ పట్టణంలోని అండర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం ధర్నాకు దిగారు. న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు దేవుజీ, బుజ్జి, సురేష్, వెంకన్న డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ సుమన్ పట్టణానికి చెందిన తన స్నేహితులను ఫంక్షన్ ఉందని కారులో తీసుకెళ్లాడని, ఆతర్వాత కారు యాక్సిడెంట్ అయ్యిందని, ఫోన్ చేసి చెప్పాడని తెలిపారు. సుమన్ మృతదేహాన్ని ఇంటికి తీసుకు రాకుండా మధ్యలోనే వదిలేశారని, అతడి మృతిపై అనుమానాలు ఉన్నాయని, వెంటనే నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టౌన్, రూరల్ పోలీసులు వారికి నచ్చజెప్పి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

జీపీ వర్కర్స్‌ను పర్మనెంట్ చేయాలి

కొత్తగూడ, జనవరి 3: జీపీ వర్కర్స్‌ను పర్మనెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ యూనియన్ (టీయూసీఐ అనుబంధం హెచ్-106) రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గంగారం, కొత్తగూడ మండలాల జీపీ వర్కర్స్ సమావేశం గుండె శ్రీను అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ జీపీ సిబ్బంది గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం సేవ చేస్తున్నారని తెలిపారు. 51 జీవోను సవరించి జనాభా ప్రకారం సిబ్బంది సంఖ్య పెంచాలన్నారు. పెండింగ్ జీతాలు విడుదల చేయాలన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా గుండె శ్రీను, ఉపాధ్యక్షుడిగా మిట్టపల్లి రవి, బచ్చల నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఈసం కాంతారావు, సహాయ కార్యదర్శిగా చింత సంజీవ, ఈక వెంకటేశ్, కోశాధికారిగా బానోత్ అశోక్, కార్యవర్గ సభ్యులుగా చింత యాకయ్య, ల్యాదెల్ల రాకేశ్, సంగి రాజకొమురయ్య, ధనసరి సమ్మయ్య, మిడతపల్లి మహేశ్, ఎర్ర రాంచందర్, గూడెల్లి రవి, బొక్క ప్రశాంత్ ఎన్నికయ్యారు. టీయూసీఐ జిల్లా నాయకులు ల్యాదెల్ల రాజు, రైతు సంఘం నాయకులు కంగాల పాపయ్య పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలు

కేసముద్రం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఏఐసీటీయూ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని అమినాపురంలో జరిగిన సంఘం జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. జీపీ కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. మర్రిపల్లి మొగిళి, మోర్తాల చందర్‌రావు, సాంబయ్య, నర్సయ్య, జాటోత్ బిచ్చానాయక్ ఉన్నారు.

ఆకేరు ఆనకట్ట పరిశీలన

చిన్నగూడూరు, జనవరి 3: మండల కేంద్రం శివారులోని ఆకేరు ఆనకట్ట, గంగమ్మ, పెద్దమ్మ తల్లి ఆలయాలు గతంలో కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా ధ్వంసమయ్యాయి. కుడికాల్వకు గండిపడి ఆనకట్టలో ఉన్న నీరు వృథాగా పోతోంది. ఇరిగేషన్ ఎస్ఈ నర్సింహారావు, డీఈ పొట్టయ్య శుక్రవారం ఆకేరు సందర్శించారు. ధ్వంసమైన ఆనకట్ట, కుడికాల్వ గండిని పరిశీలించారు. ఆనకట్టకు గండిపడి ఆకేరులో నీరు నిల్వలేకపోవడంతో యాసంగి సాగుపై ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నట్లు స్థానికుడు డీఎస్ వెంకన్న అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. అందుకు నిర్మాణ వ్యయాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. త్వరలోనే పునరుద్ధరణ పనులు చేపట్టి వచ్చే వర్షాకాలం నాటికి ఆకేరులో నీటి నిల్వ పెంచేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఏఈలు సందీప్, మేఘన, రాజేశ్వరి, నగేష్ ఉన్నారు.

ధ్వంసమైన ఆకేరు ఆనకట్టను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ నర్సింహారావు

ఎన్‌వైకే ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

తొర్రూరు, జనవరి 3: నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎన్‌వైకే ప్రతినిధులు బానోత్ వీరన్ననాయక్, లునావత్ అఖిల్ శుక్రవారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఎన్‌వైకే ఉమ్మడి జిల్లా అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఈ నెల 6, 7 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువతలో క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాలీబాల్, రన్నింగ్, షటిల్, కబడ్డీతో ఇతర క్రీడా పోటీలు నిర్వహిస్తామని, ఆసక్తి గల 18-29 ఏళ్ల యువతీ యువకులు పాల్గొనవచ్చని వివరించారు. విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు 9959871432, 9652869215 నంబర్లకు ఫక్షన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

కురవి/ మహబూబాబాద్ రూరల్, జనవరి 3: పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్రాతిమడుగు (విలేజీ)లోని జడ్పీ హైస్కూల్‌లో మహబూబాబాద్‌కు చెందిన నాళ్ల ఓంప్రకాశ్ 25మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. వాటిని విద్యార్థులకు శుక్రవారం డీఈఓ పంపిణీ చేశారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాలలో నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు 10 జీపీఏ లక్ష్యంగా చదువుకోవాలన్నారు. హెచ్ఎం జానయ్య, ఏసీజీఈ మండుల శ్రీరాములు, పీడీ కమల్‌కిషోర్, ఉపాధ్యాయులు రఘువేందర్, భద్రు, యాదగిరి, స్వర్ణ, సురేశ్, మహేశ్, రాము, శ్రీధర్, రాంసింగ్ పాల్గొన్నారు. కాగా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.10వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డీఈఓ పంపిణీ చేశారు.

అప్లికేషన్ అడగటం సరికాదు

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించనున్న రైతు భరోసా పథకానికి అప్లికేషన్లు అడగడం సరికాదని అఖిల భారత యునైటెడ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రైతు భరోసా రెట్టింపు చేసి ఇస్తామన్న రేవంత్‌రెడ్డి ఏడాది గడిచిన తర్వాత రైతులు దరఖాస్తు చేసుకోవాలనడం కాలయాపన కోసమేనని ఎద్దేవా చేశారు. ఇప్పటికీ అనేక మంది రైతుల రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించాలని కోరారు. పైండ్ల యాకయ్య, పాపారావు, రాములు, వెంకటనర్సు పాల్గొన్నారు.

'గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం'

దంతాలపల్లి, జనవరి 3: రాష్ట్రంలో హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోసపూరిత హామీలతో పబ్బం గడుపుతూ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగాలని అన్నారు. సంగీత, వెంకన్న, భరత్‌కుమార్, మహేశ్, పూర్ణచందర్, సాయికుమార్, వెంకట్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.

పిల్లలతో పనిచేయిస్తే క్రిమినల్ కేసులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : పిల్లలతో పనిచేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్పీ క్యాంప్ ఆఫీస్‌లో ఆపరేషన్ స్మైల్ పోస్టర్ ఆవిష్కరిం చారు. ఆయన మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూళనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, బాల కార్మికులు కనిపిస్తే 1098, 100కు డయల్ చేసి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, సభ్యులు డేవిడ్, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 3 : నిషేధిత చైనా మాంజా అమ్మినా, వినియోగించినా చట్ట ప్రకారం కఠినచర్యలు తప్పవని ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు. జిల్లాలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట